# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శుక్రవారం 19 జులై 2024 , పేజీలు 08


అర్హత గల ప్రతి రైతుకు

## రైతు రుణమాఫీ అందాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 18 జూలై సూర్య మేజర్ న్యూస్**

రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న రైతు రుణమాఫీ పథకం ఫలాలు జిల్లాలో అర్హత గల ప్రతి రైతుకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషితో కలిసి బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకాన్ని జిల్లాలోని అర్హత గల ప్రతి రైతుకు అందేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 35 వేల మంది రైతులు రుణమాఫీ పొందడానికి అర్హత కలిగి ఉన్నారని, మొదటి విడతలో లక్ష రూపాయల లోపు రుణమాఫీ పొందే రైతులు 22 వేల మంది ఉన్నారని, వీరికి గురువారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానం ద్వారా రైతు రుణమాఫీ పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. బ్యాంకు అధికారులు రైతు ఖాతాలలో జమ అయిన మొత్తాన్ని ఎలాంటి షరతులు లేకుండా రైతులకు అందించాలని,ఇతర రుణాలతో ఈ నగదుకు సంబంధం లేకుండా జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా రుణమాఫీ మొత్తాన్ని అందించాలని తెలిపారు.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,తెలంగాణ గ్రామీణ బ్యాంకులలో అధిక మొత్తంలో ఖాతాలు ఉన్నాయని,రైతుల సౌకర్యార్థం ప్రత్యేక కౌంటర్లతో పాటు రైతుల సందేహాలకు ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేయాలని తెలిపారు.రైతు సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అందిస్తున్న రుణమాఫీ పథకాన్ని జిల్లాలో ఎలాంటి అంతరాయం లేకుండా విజయవంతం చేసే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు.ఈకార్యక్రమంలోబ్యాంకుఅధికారులు,సంబంధితఅధికారులుతదితరులు పాల్గొన్నారు.





రైతు ఋణ మాఫీ పై

## బ్యాంకర్లు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించ వద్దు

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

2 లో

## కడెం ప్రాజెక్టు గేట్లను ట్రయల్ రన్ చేసిన అధికారులు

**కడెం,జూలై 18,సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టును సీఈ టీ శ్రీనివాస్ గురువారం మధ్యానం ఒంటిగంట ప్రాంతంలో సందర్శించి ప్రాజెక్టు గేట్ల ట్రయల్ రన్ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుకు ఉన్న 18 వరద గేట్లను ఈఈ రవీందర్ తో కలిసి ట్రయల్ రన్ చేసి పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్టుకు ఉన్న మొత్తం 18 వరద గేట్లకు 18 గేట్లను లిఫ్టింగ్ చేసేందుకు అన్ని రకాల సిద్ధం చేసినట్లు తెలిపారు. గతంలో వరదలకు తలెత్తిన గేట్ల లిఫ్టింగ్ సమస్యలను పునరావృతం కాకుండా పగడ్బందీగా ప్రాజెక్టు మరమత్తుల పనులు పూర్తి చేసినట్లు వారు వెల్లడించారు. గేట్ల లిఫ్టింగ్ లో పవర్ సప్లై సమస్య తలెత్తకుండా జనరేటర్లు,విద్యుత్తు లైన్లతో పవర్ సప్లైని సిద్ధం చేశామన్నారు. 24 గంటల పాటు ప్రాజెక్ట్ అధికారుల పర్యవేక్షణలో నిరంతరం వరద ప్రవాహాన్ని మానిటరింగ్ చేస్తున్నమాన్నారు. ఈ సందర్భనలో వారి వెంట ఈఈ విఠల్ రాథోడ్,డీఈ బొజదాస్ ప్రాజెక్టు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతోనే

## సమాజంలో గుర్తింపు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి, జూలై18,సూర్య మేజర్ న్యూస్ :**

సమాజంలో చదువుతోనే మనకు మంచి గుర్తింపు వస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల తరగతి గదులు,రిజిస్టర్లు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని, ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో ఇష్టపడి చదవాలని అన్నారు.నేటి పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ చదవడం,రాయడం,మాట్లాడడం తప్పనిసరి అయిందని,విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు. ప్రాథమికోన్నత పాఠశాల నుండి ఉన్నత పాఠశాలకు వచ్చిన 6వ తరగతి విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో ఇష్టపడి చదవాలని, రాయడం, మాట్లాడడం నేర్చుకోవాలని తెలిపారు.ప్రాథమికోన్నత పాఠశాల నుండి వచ్చిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా విధుల పట్ల సమయపాలన పాటించాలని, విధులకు గైరహాజరు అయినట్లయితే ముందుగా అనుమతి పొందాలని తెలిపారు.10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో పూర్తి సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, బడిబాట కార్యక్రమం ద్వారా బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు చదువు ఆవశ్యకతను వివరించి తిరిగి పిల్లలు పాఠశాలలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





రైతు ఋణ మాఫీ పై

# బ్యాంకర్లు రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలిగించ వద్దు

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాదు,జులై18,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు రుణ మాఫీకీ సంబంధించి గైడ్ లైన్స్ ప్రకారం జమ అయ్యే ఋణం రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండ నేరుగా రైతులకు చేరేలా బ్యాంకర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లతో సమావేశం గూగుల్ మీట్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో రైతు రుణమాఫీ 2024 1 లక్ష లోపు పంట రుణాలు పొందిన 18, 739 మంది రైతులకు సంబంధించిన పంట





రుణాలు మాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వం అందజేస్తున్న 1 లక్ష రూపాయల లోపు లోన్ తీసుకున్న ఋణ మాఫీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి ఖాతాలో జమ అయిన రుణమాఫీ రూపాయలను నేరుగా రైతులకే అందేటట్లు చూడాలన్నారు.వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి రైతు వేదికలో రైతుల యొక్క లిస్టు డిస్ప్లే చేయాలన్నారు.రైతులకు సంబంధించిన అదార్ కార్డు,పాస్ పుస్తకం తదితర డాకుమెంట్స్ తీసుకొని రెనివల్ కోసం బ్యాంకుకు రావాల్సి ఉంటుందని తెలిపారు. ఈ రుణమాఫీ 12.12.2018 నుండి 09.12.2023 ఈ మధ్య కాలంలో తీసుకున్న రైతులకు వర్తిస్తుందని తెలిపారు.ప్రతి గ్రామపంచాయతి లో రైతులకు సంబంధించి వివరాలతో కూడిన బ్యానర్లు ఏర్పాటు చేయాలనీ,వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉండి రైతు రుణమాఫీ రైతులకు చేరేలా చూడాలన్నారు.బ్యాంకుల వద్ద రైతులు ఆందోళనకు గురికాకుండా క్రమశిక్షణ పాటించడం కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు ఇబ్బంది పడకుండా క్రాప్ లోన్ రినివల్ చేసుకునేందుకు బ్యాంకు అధికారులు సహకరించాలని సూచించారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంకు అధికారులకు సహకారం అందించాలని, ఎలాంటి సమస్యలు ఎదురైన తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.అందరి సహాయ సహకారాలతో లక్ష రైతు రుణమాఫీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య,లీడ్ బ్యాంక్ మేనేజర్,ఎస్‌బిఐ రిజినల్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,తెలంగాణా గ్రామీణ బ్యాంకు, కో ఆపరేటివ్ బ్యాంకు, ఇతర బ్యాంకుల అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలోని బొగ్గు బావులను

# సింగరేణి సంస్థకే కేటాయించాలి

## - ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య

**రామకృష్ణాపూర్, జులై 18, సూర్య మేజర్ న్యూస్.**

బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా గురువారం ఎఐటియుసి సిపిఐ ఆధ్వర్యంలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగింది గత ప్రభుత్వాల మాదిరిగానే ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందని కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు బావులను సింగరేణికి నామినల్ కేటాయించాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎలా అయితే గనులను వేలంలో పెట్టకుండా అక్కడి



వారికి కేటాయించింది అదేవిధంగా సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ఏదైతే కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమం లో సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని డివిజన్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కార్మిక నాయకులందరిని ధర్నా కార్యక్రమం పూర్తిచేయక ముందే పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ,సెంట్రల్ సెక్రటరీ అక్బర్ ఆలీ, రామకృష్ణాపూరు బ్రాంచ్ నాయకులు ,ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య ,ఆర్ కె పి సి హెచ్ పి పి సెక్రటరీ హరి రామకృష్ణ, ఆర్కే ఓసి ఫిట్ కార్యదర్శి రామకృష్ణ ,ఏరియా హాస్పిటల్ ఫిట్ సెక్రటరీ నాగేంద్ర బట్టు,మొదలగువారు పాల్గొన్నారు.

ఋణమాఫీ పథకం వీడియో కాన్ఫరెన్స్‌లో

# పాల్గొన్న ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి, జులై 18, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మండలం కన్నాల రైతు వేదికలో గురువారం సాయంత్రం 4 గంటలకు రైతు రుణమాఫీ పథకంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో రైతులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి. ఈ కార్యక్రమంలో ఏవో ప్రేమ్ కుమార్, ఏఈఓ నాగ దీప్తి, ఏఈ రామ్ మనోహర్, సెక్రటరీ శ్రీనివాస్ మండల్ వైస్ ప్రెసిడెంట్ సంకురి శంకర్, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో,ఆర్డినేటర్ బాలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధుల పై అవగాన

**తిర్యాని,జులై 18, సూర్య మేజర్ న్యూస్:**

తిర్యాని మండలంలోని చెలిమెల, రొంపల్లి,గిన్నెధరి,తిర్యాని, పంగిడి మాదర తదితర గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు గురువారం వైద్య ఆరోగ్య శాఖ సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత, పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు వివరించి అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలగురించి వివరించారు. అనంతరం వసతి గృహాల్లో దోమల మందును పిచికారి చేయించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ పరశురాం,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి వ్యవసాయ రంగం కీలకం

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల ప్రతినిధి,**
**జూలై 18, సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ఆర్థిక వృద్ధికి వ్యవసాయ రంగం కీలకమని, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. రైతు రుణమాఫీ పథకం అమలులో భాగంగా గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ అపర్ణ రెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ లతో కలిసి బ్యాంకు నోడల్ అధికారులు, కంట్రోలర్లు, మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తుందని, ఈ క్రమంలో జిల్లాలోని అర్హత గల రైతులకు లబ్ది చేకూరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూమి కలిగి రుణం పొందిన ప్రతి రైతు కుటుంబానికి రుణమాఫీ వర్తిస్తుందని, స్వల్పకాలిక పంట రుణాలు పొందవచ్చని తెలిపారు. షెడ్యూల్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల శాఖల నుండి రుణం పొందిన రైతులకు పథకం వర్తిస్తుందని, డిసెంబర్ 12, 2018 అనంతరం మంజూరైన, రెన్యువల్ అయిన రుణాలకు, డిసెంబర్ 9, 2023 నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు వర్తిస్తుందని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ పథకం అమలు కోసం పోర్టల్ నిర్వహించడం జరుగుతుందని, రైతు కుటుంబాలకు సంబంధించిన రుణ ఖాతా వివరాలు పరిశీలించి రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి బ్యాంకు లో ఒక అధికారిని నోడల్ అధికారిగా నియమించాలని, రుణమాఫీ వివరాలను నిర్ణీత నమూనాలు పొందుపరిచి డిజిటల్ సంతకం చేసి సమర్పించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో రైతుల వివరాలను పరిశీలించాలని, 2 లక్షల రూపాయలకు మించి రుణం ఉన్న రైతులు రుణమాఫీ పొందేందుకు 2 లక్షలకు పైబడి ఉన్న రుణాన్ని ముందుగా బ్యాంకుకు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు, జె. ఎల్. జి. లు, ఆర్. ఎం. జి. లు, ఎల్. ఇ. సి. ఎస్. లు, పునర్వ్యవస్థీకరించిన రుణాలు, కంపెనీలు, పరం వంటి సంస్థలకు ఇచ్చిన పంట రుణాలకు వర్తించదని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా తీసుకున్న పంట రుణాలకు వర్తిస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ మినహాయింపులకు రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న వివరాల మేరకు ఆచరణాత్మకంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకు అధికారులు నిర్ణీత నమూనాలో రైతుల అర్హత, సంబంధిత వివరాలను పరిశీలించి బ్యాంకు నోడల్ అధికారుల డిజిటల్ సంతకంతో వివరాలను సమర్పించాలని తెలిపారు. అర్హత గల రైతులు మాత్రమే రుణమాఫీ పొందాలని, అనర్హులు మోసపూరితంగా రుణమాఫీ పొందినట్లయితే చట్ట ప్రకారం రికవరీ చేయడం జరుగుతుందని తెలిపారు. పథకం గురించి రైతుల సందేహాల నివృత్తి, ఇబ్బందులను పరిష్కరించడానికి మండల స్థాయిలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, వీటి ద్వారా రైతులు తమకు కావలసిన వివరాలు పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అందించిన రుణమాఫీని అర్హత గల రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ఆ దిశగా అధికారులు సమన్వయంతో పనిచేసి అసలైన లబ్ధిదారులకు పథకం ఫలాలు అందేలా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాలతో నేరడగొండ విద్యార్థులకు అవగాహన- బోథ్ న్యాయవాది పంద్రం శంకర్



**నేరగొండ, జులై 19,సూర్య మేజర్ న్యూస్.**

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార సంస్థ బోథ్ ఆధ్వర్యంలో నేడుగొండ మండలంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పడేశారు ఈ సదస్సులో బోథ్ న్యాయవాదులు బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ పంద్రం శంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యా హక్కు బాల్యవిహాలు మోటర్ వెహికల్ ఫోక్సో చట్టాలు లోకు అదాలత్ నేరాల నమోదుఎఫ్ఐఆర్ చార్జి సీటు వీటి పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ షబానా లెక్చరర్ బలరాం జాదవ్ కుమ్మరి విజయ కుమార్ ఎట్టం రాములు ఎస్ఐ మారుతి ప్రధానోపాధ్యాయులకు లీగల్ సర్వీసెస్ స్రవంతి విద్యార్థులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకోని చదవాలి

### -ఇంపాక్ట్ మోటివేషన్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్

**భైంసా,జూలై 18,సూర్య మేజర్ న్యూస్**






ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని చదివినట్లయితే విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణిస్తారని ప్రముఖ ఇంపాక్ట్ మోటివేషన్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్ భైంసా పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలిక హాస్టల్ లో ఇంపాక్ట్ స్ఫూర్తి ఇంటర్నేషనల్ నిర్మల్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వ్యక్తిత్వ వికాస శిబిరంలో పేర్కొన్నారు.అంతేగాకుండా విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా,ఒత్తిడిని ఎదుర్కొని ముందుకు వెళ్లినట్లయితే చదువులో బాగా రాణిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంటర్,పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం ధూమ్ ధం సింగర్ తోట లక్ష్మణ్ మంచి పాటలను పడుతూ విద్యార్థినులకు స్టడీ స్కిల్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుమలత,ఉపాధ్యాయ బృందం,విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమయం విలువ తెలుసుకోవాలి

**కాసిపేట, జులై 18, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులు సమయం విలువ తెలుసుకొని,వారి జీవితం తీర్చిదిద్దుకోవడానికి వినియోగించాలని ధర్మారావుపేట ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ నాయక్ అన్నారు. విద్యార్థి జీవితంలో పాఠశాల విద్యా సమయం అత్యంత కీలకమని, ఈ సమయాన్ని ఎవరైతే చక్కగా సద్వినియోగ పరుచుకుంటారో వారి జీవితాలు బంగారు మయమవుతాయని, భవిష్యత్తుకు బాటలు నిర్మిస్తాయని అన్నారు. ధర్మారావుపేట ఉన్నత పాఠశాలలో గురువారం స్వర్గీయ బొంకూరి అనసూయ (మందమర్రి) రిటైర్డ్



టీచర్ నాలుగవ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసి, పాఠశాలకు గోడ గడియారాలు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అనసూయ మేడం ఎనలేని సేవ చేసిందని ఉపాధ్యాయులు అందరూ కొనియాడారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రభుత్వ పాఠశాలను ఎంచుకొని సేవ చేయడం చాలా మంచి పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ నాయక్, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు అరుణ్ ప్రదీప్, సంధ్య, కిరణ్ సందీప్, శృతి వినయ కుమారి, బాబ్జి మరియు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నాబహు సాఠే వర్ధంతి



**గుడిహత్నూర్,జూలై 18 మేజర్ సూర్య న్యూస్**

మండల కేంద్రంలో గురువారం అన్నాభావు సాఠే వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మనంద్ మాట్లాడుతూ అన్నాబావు సాఠే తన సాహిత్యం ద్వారా అన్నగారిన వర్గాలను తమ హక్కుల సాధించుకునేందుకు చైతన్య పరిచిన మహానీయుడని కొని యడారు ప్రతి ఒక్కరూ మహనీయుల మార్గంలో నడిచే హక్కులను సాధించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో అన్నాభావు సాఠే సంఘం అధ్యక్షుడు బాలాజీ,ఉపాధ్యక్షుడు వాగ్మరే అంకుష్, మాంగ్ సమాజ్ రాష్ట్ర కోశాధికారి గాయ్‌కాంబ్లే కూశాల్ రావ్,మాజీ ఉపసర్పంచులు సిద్దార్థ్,మఠపతి గజానంధ్,సభ్యులు కాంబ్లే అంగద్, సుదర్శన్ గాయకాంబ్లే,సుభాష్,ఆకాశ్,సంజీవ్,మాధవ్,నివర్తీ,తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధుల పై అవగాన



**తిర్యాని,జూలై 18, సూర్య మేజర్ న్యూస్:**

తిర్యాని మండలంలోని చెలిమెల, రొంపల్లి,గిన్నెధరి,తిర్యాని, పంగిడి మాదర తదితర గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు గురువారం వైద్య ఆరోగ్య శాఖ సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత, పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు వివరించి అంటువ్యాధులు ప్రబ్రలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలగురించి వివరించారు. అనంతరం వసతి గృహాల్లో దోమల మందును పిచికారి చేయించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ పరశురాం,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## కుక్కల బెడదను తగ్గించాలని

### కుబీర్ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేత



**కుబీర్,జూలై 18,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ గ్రామంలో కుక్కలు స్వైర విహారం చేస్తూ విద్యార్థులకు,పోషకులకు,గ్రామస్తులకు భయంకర పరిస్థితులను కల్పిస్తున్నాయని,తక్షణమే వాటిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మన్ డాక్టర్ సాప పండరి గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యాలయానికి అనుకొని మూడు పాఠశాలల్లో వందలాది విద్యార్థులు చదువుకుంటున్నారని వారికి కుక్కల వల్ల ఇబ్బందులు కలిగే అవకాశం ఏర్పడుతుందని అన్నారు.ఇటీవలే గ్రామానికి చెందిన ఇద్దరు రైతుల యొక్క లేగ దూడలు కుక్కల దాడిలో మరణించాయని అన్నారు.వెంటనే కుక్కల బెడదల నుండి విద్యార్థులను గ్రామస్తులను కాపాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పలు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు గంగా శేఖర్,షేక్ రెహాన్,జి.సాయినాథ్,ఆర్.రాజ్‌కుమార్,కుబీర్ గ్రామస్తులు సూది గంగాధర్, భామని శేఖర్,వీరలింగం, బి.భోజన్న,బి.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 18 జూలై సూర్య మేజర్ న్యూస్**

భావితరాలకు సహజవాయువుతో కూడిన సమతుల్య వాతావరణాన్ని అందించాలని, ఈ క్రమంలో ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల వార్డు నం.29 పెట్రోల్ పంపు ఏరియాలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ శాసన మండలి సభ్యులు దండే విఠల్, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, మున్సిపల్ కమిషనర్ ఎస్. అంజయ్య, చైర్ పర్సన్ షాహిద్ సుల్తానా లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు




నాటి సంరక్షించాలని, భావితరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించేందుకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డుల కౌన్సిలర్లు, అటవీ శాఖ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సూర్య

శుక్రవారం 19 జులై 2024

నమ్ముకున్న వారి నమ్మకాన్ని

## నిలబెట్టేది కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



**జన్నారం, జూలై 18,సూర్య మేజర్ న్యూస్ :**

నమ్ముకున్న వారి నమ్మకాన్ని నిలబెట్టే ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని ఇలాంటి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ కోరారు. గురువారం జన్నారం మండల కేంద్రంలో గల రైతు వేదిక లో జరిగిన



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృశ్యశ్రవణం ద్వారా రైతులకు విడుదల చేస్తున్న లక్ష రూపాయల రుణమాఫీ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వమని బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే ప్రభుత్వమని అన్నారు. జన్నారం మండలానికి 4273 మందికి ఒకేసారి లక్ష చొప్పున తమ ఖాతాలు జమ చేయడం జరుగుతుందని ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. మరోసారి 50వేల చొప్పున రెండు సార్లు జమ చేయడం జరుగుతుందని కల్లబొల్లి మాటలు చెప్పే వారిని నమ్మవద్దు అన్నారు. ముందుగా ఆంధ్ర కాలనీ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ బైక్ ర్యాలీని నిర్వహించారు. ప్రస్తుతం రైతుల కళ్ళల్లో ఆనందం వెలివేరిసిందని రైతుల కష్టాలను తెలుసుకొని పరిష్కరించే ప్రభుత్వానికి అండగా నిలవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, జిల్లా మండల నాయకులు మిక్కిలినేని రాజశేఖర్, ఏనుగు సుభాష్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, గుర్రం మోహన్ రెడ్డి, మహమ్మద్ రియాజుద్దీన్, సయ్యద్ ఫసియుల్లా, అల్లం రవి, దాముక కరుణాకర్, ముత్యం సతీష్, వ్యవసాయ అధికారి కస్తూరి సంగీత, విస్తీర్ణాధికారులు త్రిసంధ్య, అక్రముల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

తొలి ఏకాదశి సందర్భంగా

## శివాలయాలలో భక్తుల ప్రత్యేక పూజలు

**భైంసా,జూలై 18,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలో తొలి ఏకాదశి పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు.కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాలలో ఉన్న శివాలయాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చి పూజ,అభిషేకం,అన్న పూజ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.అనంతరం భక్తులు మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏటా కూడా వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు.



రైతు రుణ మాఫీ సరే, తెలంగాణ ఉద్యమకారుల

## సంక్షేమం,బీసీ కుల గణన మాటేమిటి

-తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి

**భైంసా,జూలై 18,సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్ర ప్రభుత్వం తమ అధికారం నిలబెట్టుకోవడం,స్థానిక ఎన్నికల్లో తమపార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసమే రైతు రుణ మాఫీ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అభినందిస్తూ,అలాగే తెలంగాణ కోసం తమ జీవితాలనే త్యాగం చేసిన తెలంగాణ ఉద్యమకారుల కొరకు సంక్షేమ కార్యక్రమాలు,బీసీ కుల గణన,బీసీలకు 42శాతం రిజర్వేషన్లను పెంచి స్థానిక ఎన్నికలను నిర్వహించాలని తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండు చేశారు. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమకారులకు ప్రతి నెల పెన్షన్ తొ సహ అవకాశము ఉన్న ప్రతి ఒక్క నిరుద్యోగికి ఉద్యోగం,ప్రతి ఉద్యమకారునికి 10లక్షల ఆర్థిక సహాయం,ప్రభుత్వ భూములను ఉద్యమకారులకు పంచి తెలంగాణ ఉద్యమకారుల పట్ల నీతి,నిజాయితీని చాటుకోవాలని అన్నారు.

### గుడిహత్నూర్ రైతు వేదిక వద్ద రుణమాఫీ సంబురాలు

**గుడిహత్నూర్,జూలై 18 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడంతో గురువారం అధికారులు రైతులు నాయకులు టపాసులు పేల్చి సంబురాలు చేసుకున్నారు అనంతరం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన రుణమాఫీ ప్రత్యక్ష ప్రసారాన్ని సందేశాన్ని అధికారులు రైతులు నాయకులు వీక్షించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చిందన్నారు రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీత, ఎంపిడిఓ అబ్దుల్ హై, ఏఓ రేవతి, బిఓఎం మేనేజర్ ప్రతిమ, సహకార సంఘం చైర్మన్ ముండే సంజీవ్, కాంగ్రెస్ నాయకులు నాగనాథ్ అప్ప కరాడ్ బ్రహ్మానంద్ కరుణాకర్, ఆడే శీల, ఏఈఓ లు స్రవంతి, వెంకట్, సాయి, శ్రీధర్, ప్రణీత్, రైతులు పాల్గొన్నారు.





రైతు రుణమాఫీ

## రైతాంగంలో నూతన ఉత్సాహం

- అంబరాన్నంటిన సంబరాలు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**తిర్యాని,జూలై 18,సూర్య మేజర్ న్యూస్**

రైతుల రుణమాఫీ ద్వారా రైతాంగంలో నూతన ఉత్సాహం నింపుకుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాజి అనిల్ గౌడ్ అన్నారు.తిర్యాని మండలంలో బుధవారం రోజున చింతపల్లి రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు నేస్తం పథకం ద్వారా నిర్వహిస్తున్న రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం



రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొన్నారు, అనంతరం రైతు వేదిక ఆవరణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించి. వన మహోత్సవ, కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల రుణమాఫీ ద్వారా రైతాంగంలో నూతన ఉత్సాహం నింపుకుందని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్న మాటకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రైతు నేస్తం పథకంలో భాగంగా ఈరోజు లక్ష రూపాయల వరకు రుణమాఫీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని తెలిపారు. ఆగస్టు రెండవ తారీకు వరకు 2 లక్షల,రుణమాఫీ పూర్తిస్థాయిలో జరుగుతుందని పేర్కొన్నారు నిన్న వచ్చిన రుణమాఫీ లిస్టులో పేర్లు లేకున్న. ఎవరు అధైర్య పడద్దని ఒక రైతు కుటుంబానికి సంబంధించి 2,లక్షల రుణమాఫీ జరుగుతుందని తెలిపారు లిస్టులో పేరు లేని రైతులకు తిర్యాణి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే వెన్నంటే ఉండి సమస్య పరిష్కరించి రుణమాఫీ అయ్యే విధంగా, చర్యలు చేపడతారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్ని హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో ఏ ఓ తిరుమలేశ్వర్, ఎంపీడీవో మల్లేష్, డిసిసిబి చైర్మన్ చుంచు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు చిత్తరి సాగర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మేడిశెట్టి శంకర్, బొల్లం శంకర్, పెరుమాళ్ళ వెంకటేశం గౌడ్, ఎస్ఎస్సి మండల అధ్యక్షుడు పడిగెల అమర్, బుద్దె విజయ్, జగన్నాథ రావు, వాల్క రామ్ చందర్,యూత్ అధ్యక్షులు పున్నం హరీష్ కుమార్,యూత్ ఉపాధ్యక్షులు పులిశెట్టి రాజశేఖర్, రాయిసిడం వినోద్ కుమార్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు బొక్కనపల్లి సాయికిరణ్, సైదాం లచ్చన్న, సతీష్, రంజిత్, రైతులు అధికారులు పాల్గొన్నారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## చిత్రపటానికి పాలాభిషేకం

**ముధోల్, జులై18,సూర్య మేజర్ న్యూస్**

బాసర మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు రుణమాఫీ చేయడాన్ని హర్షిస్తూ నాయకులు, కార్యకర్తలు రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మమ్మాయి రమేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని అన్నారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.



## ముధోల్ శిశుమందిర్‌లో

# ఆషాడ మాస మెహందీ కార్యక్రమం

**ముధోల్, జూలై18,సూర్య మేజర్ న్యూస్**



ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో అషాడ మాస మెహందీ కార్యక్రమం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే స్వయంగా మెహందీ తయారు చేసి ఒకరికొకరు మెహందీని పెట్టుకున్నారు. జిల్లా కోశాధికారి ధర్మపురి సుదర్శన్ ఆషాడ మాస మెహందీ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలికలు ఉత్సాహంగా పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ప్రజా చైతన్యానికి స్ఫూర్తి

# అన్నాభావు సాఠే

**ముధోల్, జులై18 సూర్య మేజర్ న్యూస్**

సామాజిక సంఘ సంస్కర్త, ప్రముఖ కవి, రచయిత డా.అన్నాభావు సాఠే సాహిత్యం ప్రజా చైతన్యానికి స్ఫూర్తి అని అలాంటి మహనీయుల అడుగుజాడల్లో నడుచుకోవాలని ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బౌద్ధాచార్యులు హేమ్లే ప్రసంజీత్ అన్నారు. భైంసాలోని ఏపీ నగర్ బుద్ధ విహార్ లో గురువారం రోజున బిఎస్ఐ ఆధ్వర్యంలో లోక్ షాహిర్ అన్నాభావు సాఠే 55 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బలహీన ప్రజల వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడి సమాజంలో చైతన్యం తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అన్నాభావు సాఠే అన్నారు. సాహిత్యాన్ని చదవడం వల్ల ఆలోచన తీరుపై మార్పు వస్తుందని వెల్లడించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కార్మికులు, కర్షకుల సమస్యలను తన సాహిత్యం ద్వారా చైతన్య పరచాలని అన్నారు. సాఠే దళితోద్ధరణకు కృషి చేశారు. కమ్యూనిస్టు భావజాలం ఉన్న ఈయన రష్యా విప్లవం పట్ల ఆకర్షితుడయ్యారు. అనంతరం అంబేద్కరిస్టుగా మారారు. సాఠే మరాఠీలో మొత్తం 35 నవలలు,10 యక్షగానం,12 ఫిల్మ్ స్క్రీన్ ప్లేలు రాశారు. రష్యా యూనివర్సిటీల్లోనూ ఆయన పుస్తకాలు దర్శనమిస్తాయి. ఈ ఘనత సాధించిన తొలి భారతీయుడు అన్నాభావు సాఠే ఆయన డా. బాబాసాహెబ్ అంబేద్కర్ బోధనలను అనుసరించి దళిత క్రియాశీలత వైపు మళ్లాడని తెలిపారు. దళితులు, కార్మికుల జీవిత అనుభవాలను విస్తరించడానికి అతని కథలను ఉపయోగించారు. 1958లో బొంబాయిలో తాను స్థాపించిన తొలి దళిత సాహిత్య సమ్మేళనం, సాహిత్య సదస్సు నిర్వహించారు .18 జూలై 1969 న బాధాకరమైన జీవన పరిస్థితులలో పేదరికంలో మరణించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. నేటి యువత డాక్టర్ బీఆర్ అంబేద్కర్,అన్నాభావు సాఠే ను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐ సభ్యులు ప్రసంజీత్ హేమ్లే,విశాల్ దేవ్కే,చిలింకార్ రాజు,లక్ష్మణ్ జంగ్మే, సిద్ధార్థ్ గాయక్వాడ్, సోని వాగ్మారే, రాజబాయి సోన్ కాంబ్లే, ఆశా బాయిదేవ్కే, కె రతన్, స్వప్నిల్, పవన్ ,బౌద్ధ ఉపాసిక, ఉపాసకులు మరియు మాజీ గ్రామీనర్, బౌద్ధాచార్యులు, కేంద్రీయ శిక్షకులు, బౌద్ధ దమ్మ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లిలో

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## - ముఖ్యఅతిథిగాఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి



**బెల్లంపల్లి, జూలై 18, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో తహసిల్దార్ కార్యాలయంలో బెల్లంపల్లి మండల్ , బెల్లంపల్లి పట్టణానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు బెల్లంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి చేతుల మీదుగా ప్రభుత్వ అధికారులు బెల్లంపల్లి ఆర్డిఓ ,మరియు ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో లబ్ధిదారులకు షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకం కింద కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు. అందించే విలువ సుమారుగా, బెల్లంపల్లి పట్టణం బెల్లంపల్లి మండలంలో-95 చెక్కులు,అక్షరాల 95,11,020 రూపాయల చెక్కులు అందజేయడం జరిగింది. తదుపరి ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బెల్లంపల్లి నియజకవర్గ వ్యాప్తంగా నమోదు చేసుకున్న వారికి (సీఎంఆర్ఎఫ్) ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 42మంది లబ్ధిదారులకు 8,60,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కలంలో సిఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని, ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేదల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నమోదు చేసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇంకా కొన్ని చెక్కులు రావాల్సి ఉంది అని అందరికి అందించేల కృషి చేస్తానని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి పట్టణానికి చెందిన జీవో నెంబర్ 76కి సంబంధించిన 64 ఇండ్ల పట్టాలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, ఆర్డిఓ హరికృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేతా శ్రీధర్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మొహరం వేడుకల్లో

# పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**జన్నారం, జూలై 18,సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం కామన్ పల్లి లో మొహరం వేడుకల్లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొని పేరీలకు మరియు సవారిలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఎమ్మెల్యే తులాభారం చేశారు. ఆయన వెంట నాయకులు పాల్గొన్నారు.



# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 18 జూలై సూర్య మేజర్ న్యూస్**



ఇటీవల కాలంలో సైబర్ మోసాలు అధికమవడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమం నేపథ్యం లో కొందరు సైబర్ నేరస్థులు ఏదో ఒక బ్యాంకు పేరిట, వాట్స్ యాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు బ్యాంక్ పిక్చర్ లోగోతో వాట్స్ యాప్‌లో ఏపీకే ఫైల్స్ పంపిస్తున్నారు. దీన్ని మనము ఎక్స్ట్రాక్ట్ చేస్తే మన వాట్స్ యాప్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లి పోతుంది, అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళ్తున్నది. దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే ఫోన్ పే యూపీఐ ద్వారా డబ్బులు దోచేస్తున్నారు. ట్రేండింగ్ లో వున్న టాపిక్ ద్వారా ఏపీకే ఫైల్స్ పంపి డబ్బులు కొట్టేస్తున్నారు. కాబట్టి అందరికి మనవి చేసేది ఏమంటే ఏదయినా గుర్తించదగని ఏపీకే ఫైల్స్ వస్తే మీరు ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదు. మీ వాట్స్ యాప్ పనిచేయకుంటే వెంటనే రిఇన్‌స్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్ రిపోర్ట్ చెయ్యండి. ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930 కీ కాల్ చెయ్యండి లేదా www.cyber-crime.gov.inలో రిపోర్ట్ చెయ్యండి. ఎవరైనా సైబర్ నేరానికి గురి అయినట్లయితే వీలైనంత తొందరగా దగ్గరలోని పోలీస్ స్టేషన్ కి రిపోర్ట్ చేయడం ద్వారా మీరు కోల్పోయిన డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలియజేశారు.

## శివాలయాభివృద్ధికి

# 30 వేల విరాళ అందించిన చింతగూడ వి.డి.సి

**జన్నారం,జూలై 18,సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం చింతగూడ గ్రామ శివాలయ అభివృద్ధికి



చింతగూడ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 30 వేల రూపాయల విరాళాన్ని ఆలయ నిర్వాహకురాలు ఎడ్ల లింగవ్వకు అందజేశారు.ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మేడమురళీధర్, కోశాధికారి సుతారి లచ్చన్న, ఉపాధ్యక్షుడు లాకావత్ నందు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ అరె సురేష్ కుమార్,చింతగూడ పి ఎ సి ఎస్ మాజీ ఉపాధ్యక్షుడు మేకల మాణిక్యం, చింతగూడ లక్ష్మీదేవి ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు బీరుపూరి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం - ఏఐటియుసి

**కాసిపేట, జులై 18, సూర్య మేజర్ న్యూస్**

చలో హైదారాబాద్ కార్యక్రమంలో భాగంగా రాజ్ భవన్ ముట్టడి ధర్నాలో ఏఐటియూసి నాయకులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. తెలంగాణలోని సింగరేణి బొగ్గు బావులను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీవారికి అప్పగించడానికి వ్యతిరేకంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో గనులపై నల్ల బ్యాడ్జీలు పెట్టి నిరసన తెలిపినా,జిఎం ఆఫీస్ ముట్టడి,అన్ని జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం ఇచ్చినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందనీ,దానిలో భాగంగా రాజ్ భవన్ ముట్టడిలో భాగంగా ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్,ఎస్ సి డబ్ల్యూ యు అధ్యక్షులు సీతారామయ్య,సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీమల్లేష్, వైస్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ తిరుపతి గౌడ్,నాగేశ్వరావు, కాసిపేట్ మైన్ పిట్ సెక్రటరీ లక్ష్మి నారాయణ, ఆఫీస్ బేరర్ రమేష్, బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ శ్రీనివాస్ లను అరెస్ట్ చేసి హైదరాబాదులోని చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు వారు తెలిపారు.

సూర్య

శుక్రవారం 19 జులై 2024

## రైతుల సంక్షేమమే
## కాంగ్రెస్ పార్టీ లక్ష్యం డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు



**లక్ష్మణ చాంద, జూలై 18,సూర్య మేజర్ న్యూస్**

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. గురువారం రోజున మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రుణమాఫీ పొందిన లబ్ధిదారులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని అన్నారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాన్ని నిర్వహించారు. రుణమాఫీ పొందిన లబ్ధిదారుల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. ఒక లక్ష కంటే ఎక్కువ రుణం ఉన్నవారికి ఆగస్టు నెలలో రుణమాఫీ కానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా జెడ్పిటిసి సభ్యుడు ఓసరాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓ డ్నాల రాజేశ్వర్, పార్టీ నాయకులు ఈటల శ్రీనివాస్, నరేష్ రెడ్డి, నాగేష్, గురాల లింగారెడ్డి, రవి, శేఖర్ రెడ్డి, అధికారులు ఏవో ప్రవీణ్ కుమార్, టీజీబీ మేనేజర్లు మహేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి
## -ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



**భైంసా,జూలై 18,సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో వారి తరఫున పోరాటం చేస్తానని ముదోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. గురువారం ఆశా వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో తమ నిరసనల్లో భాగంగా ఎమ్మెల్యే ఇంటికి చేరుకొని వినతి పత్రాన్ని అందించిన సందర్భంగా మాట్లాడారు. కరోనాకాలంలో ఆశ వర్కర్లు ఎంతో కష్టపడ్డారని వారి సేవలను గుర్తించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఆశ వర్కర్ లకు న్యాయం చేస్తామన్నారు. ఈ అంశాన్ని అసెంబ్లీ దృష్టికి తీసుకురానున్నట్లు చెప్పారు. ఏడు నెలలైనా కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. హామీలు విస్మరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ సర్కార్ కు రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు.

## సత్యనారాయణగౌడ్ ను పరామర్శించిన ఎంపీ నగేష్

**సారంగాపూర్ జులై 18 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా మాజీ ఎంపీపీసత్యనారాయణ గౌడ్ను అదిలాబాద్ ఎంపీ నగేష్ గురువారం పరామర్శించారు. ఇటీవల సత్యనారాయణ గౌడ్ కాలికి గాయం అవడంతో ఆయన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇది తెలుసుకున్న ఎంపీ నగేష్ జిల్లా బిజెపి నాయకులు నిర్మల్లోని ఇంద్రానగర్లో ఉన్న సత్యనారాయణ గౌడ్ స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి



తెలుసు. కున్నారు. ఆయన వెంట నిర్మల్ బిజెపి నాయకులు అంజి కుమార్ భూమయ్య నాయకులు తదితరులు ఉన్నారు.

## గంజాయి, మాదకద్రవ్యాలపై
## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**శ్రీరాంపూర్, జులై 18, సూర్య మేజర్ న్యూస్:**

చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు అని యాంటీ నార్కోటిక్ అవార్నెస్ డే లో భాగంగా నస్పూర్ ఎస్సై సుగుణకర్ ఆధ్వర్యంలో సింగరేణి పాలిటెక్నిక్ కాలేజ్ నస్పూర్లో గురువారం రోజున నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి తదితర మాదగ్రద్వ్యాలపై విద్యార్థులకు అవగాహన అవసరమని, అవి తీసుకుంటే సెంట్రల్ నర్వ్ సిస్టంపై ప్రభావం చూపుతుందని, కావున విద్యార్థులు గంజాయి మాదక ద్రవ్యాలకు, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కావొద్దు అని వాటికి ఆకర్షితులు అయి జీవితాలు నాశనం చేసుకోవొద్దు అని చెప్పారు. అంతేకాకుండా విద్యార్థులు చదువు పై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని జీవితం లో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఎటువంటి చెడు అలవాట్లు లేకుండా తమ తల్లి తండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని తెలియచేసారు. కాలనీ, గ్రామంలో ఎవరైనా గంజాయి అమ్మినా, పీల్చిన తమ దృష్టికి తేవాలని, గంజాయి మహమ్మారి నిర్మూలనలో అందరు తమ వంతుగా కృషిచేయాలని కోరారు.

## ఉపరితల గనిని సందర్శించిన
## మైన్స్ సేఫ్టీ అవార్డ్స్ కమిటీ తనిఖీ బృందం

**శ్రీరాంపూర్, జులై 18, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఉపరితల గనిని ఆల్ ఇండియా మైన్స్ సేఫ్టీ అవార్డ్స్ కమిటీ చైర్మన్ బి వెంకన్న (డిడిఎంఎస్ మైనింగ్ సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్) గురువారం తన కమిటీ సభ్యుల బృందంతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా నాలుగు గనులను ఆల్ ఇండియా మైన్స్ సేఫ్టీ అవార్డ్స్ కు ఎంపిక చేయడం జరిగిందని, శ్రీరాంపూర్ ఉపరితల గని అవార్డుకి ఎంపిక కావడం చాలా అభినందించదగిన విషయమని అన్నారు. ఉపరితల గనిలో పనిచేస్తున్న ఇంజనీర్లు భారీ యంత్రాల్లో వినియోగించే ఆటోమేటిక్ ఫైర్ డిటెక్షన్ అండ్ సప్రెషన్ సిస్టం పనితీరును, ఎఫ్లియంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ పని విధానాన్ని గని వివరించారు. ఉపరితల గనిలో తీసుకుంటున్న రక్షణ పద్ధతులను, క్వారీలో బొగ్గు ఉత్పత్తి చేస్తున్న ప్రదేశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గని అధికారులు కమిటీకి సభ్యులకు వివరించడం జరిగింది. గనిలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు సిపిఆర్ చేయు విధానాన్ని కమిటీ సభ్యుల ముందు ప్రదర్శించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా కమిటీ చైర్మన్ మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అనురాగ్ శేఖర్ దుబే ( జీఎం వెస్టన్ కోల్డ్ లిమిటెడ్ ), రవీంద్ర పి గత్వార్ ( జీఎం హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్), మనోరంజన్ మహలి ( జీఎం యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ), సురేష్ మూర్తి (జీఎం నైవేలి), డాక్టర్ రితేష్ ( వెస్టన్ కోల్డ్ లిమిటెడ్ ) సభ్యులు, ఏరియా ఇన్చార్జ్ జీఎం శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
## - సూపరిన్‌డెంట్ ఇంజనీర్ వి.వాసుదేవ్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 18 జూలై సూర్య మేజర్ న్యూస్**

వర్షాకాలం అయినందున విద్యుత్ ప్రమాదాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూపరిన్‌డెంట్ ఇంజనీర్ వి.వాసుదేవ్ ఒక ప్రకటనలో తెలిపారు. నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ కుమ్రంభీం ఆసిఫాబాద్ సర్కిల్ పరిధిలో వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బట్టలు ఆరవేసే జి.ఐ., ఇతర విద్యుత్ సరఫరాకు అవకాశం లేని ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని, విద్యుత్ సరఫరా వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. భద్రత పట్ల నిర్లక్ష్యం, అవగాహన లోపం, విద్యుత్ వినియోగదారుల గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం, నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం, రైతులు స్విచ్ బోర్డు/మోటార్ స్టార్టర్‌ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించక పోవడం కారణంగా విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని నివారించేందుకు సరైన పద్ధతులను పాటించాలని తెలిపారు. రైతులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు విద్యుత్ మోటార్లు, పైపులు, ఫుట్ వాల్వుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, విధిగా ఎర్త్ చేయాలని తెలిపారు. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు, ఫుట్ వాల్వు తాకడం అత్యంత ప్రమాదకరమని తెలిపారు. అర్హత కలిగిన ఎలక్ట్రిషియన్ లతో పనులు చేయించుకోవాలని తెలిపారు. పశువులు మేతకు వెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు , స్థంబాల దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని, వర్షాకాలంలో తడిగా ఉండటం చేత ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇండ్లకు సరైన ఎర్తింగ్ చేయాలని, నాణ్యమైన ప్లగ్గులు, సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించాలని, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అనధికారంగా ఫ్యూజులు మార్చడం, మరమ్మత్తులు చేయడం, ఎ, బి, స్విచ్లు ఆపరేట్ చేయడం, కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరమని తెలిపారు. వ్యవసాయ పంపుసెట్లకు ఫేజ్ కన్వర్టర్ వినియోగించడం నిషేధమని, ఉల్లంఘించిన వారు శిక్షార్హులు అవుతారని తెలిపారు. పంపుసెట్లకు ఏదైనా సాంకేతిక లోపం తలెత్తితే నిపుణులతో మాత్రమే మరమ్మత్తు చేయించాలని, వ్యవసాయ మోటార్లకు, గృహాలలో అతుకులు లేని సర్వీసు వైరును మాత్రమే వినియోగించాలని, విద్యుత్ లైన్ల క్రింద పందిర్లు వేయకూడదని, చేపల వేటకు విద్యుత్ తీగలను అమర్చడం ప్రమాదకరమని, చట్ట విరుద్ధమని తెలిపారు. వరి కోతల సమయంలో హార్వెస్టర్ల పైకి వెళ్ళినప్పుడు విద్యుత్ తీగలను గమనించాలని, సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకకూడదని, ఒకవేళ మాట్లాడాల్సి వస్తే చార్జర్ స్విచ్ ఆఫ్ చేసి మాట్లాడాలని, కొన్ని చోట్ల జంతువుల నుండి పంట రక్షణ కొరకు విద్యుత్తు ఫెన్సింగ్ మార్చుతున్నారని, చట్ట రీత్య నేరమని తెలిపారు. తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను గమనించిన వెంటనే సంబందిత విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని, ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోకుండా షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వినియోగించాలని తెలిపారు. గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్, సబ్ ఇంజనీర్, సెక్షన్ ఆఫీసర్ లను సంప్రదించి వారి సేవలను పొందాలని, నెలవారీ కరెంట్ బిల్లులో ముద్రించిన నెంబర్ ను సంప్రదించి సేవలు పొందవచ్చని తెలిపారు.

## మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం

**కాసిపేట, జులై 18, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు గురువారం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల వల్ల జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. కార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు.



# ఋణమాఫీ పథకం అర్హత గల ప్రతి రైతుకు వర్తించేలా చర్యలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,జూలై 18, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ పథకం జిల్లాలో అర్హత గల ప్రతి రైతుకు వర్తించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనమండలి చైర్మన్ సురేందర్ రెడ్డి, రాష్ట్ర శాఖల మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వ్యవసాయ, ఆర్థిక శాఖల కార్యదర్శులతో కలిసి రైతు రుణమాఫీ పథకాన్ని



వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని దండేపల్లి మండలం ద్వారక లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి లతో కలిసి



హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. అర్హత గల ప్రతి రైతు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, 2 లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుందని తెలిపారు. రైతుల సౌకర్యార్థం బ్యాంకులలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి నోడల్ అధికారులను నియమించడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత గల ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు రుణమాఫీ కొరకు తమ పూర్తి వివరాలను బ్యాంకులలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో అందించాలని, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ పథకం అమలు కోసం పోర్టల్ నిర్వహించడం జరుగుతుందని, రైతు కుటుంబాలకు సంబంధించిన రుణ ఖాతా వివరాలు పరిశీలించి రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పథకం గురించి రైతుల సందేహాల నివృత్తి, ఇబ్బందులను పరిష్కరించడానికి మండల స్థాయిలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, వీటి ద్వారా రైతులు తమకు కావలసిన వివరాలు పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అందించిన రుణమాఫీని అర్హత గల రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసి మన్నెవార్ ఎస్టి రైతులపై

# బెదిరింపులు, అక్రమ కేసులు

## - భద్రత కల్పించి హక్కు పత్రాలు ఇప్పించాలి

**బెల్లంపల్లి, జూలై 18, సూర్య మేజర్ న్యూస్:**

సిపిఐ ఎంఎల్ మాస్ లైవ్ పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మరియు బెల్లంపల్లి ఆర్డీవోను కలవడం జరిగింది.భీమిని మండలలోని కర్జీబీంపూర్ శివారులో 312 సర్వే నెంబర్లు గత అనేక సంవత్సరాలు నుండి సాగు చేసుకుంటున్న ఆదివాసి మన్నేవార్ ఎస్టి కులానికి చెందినటువంటి వారిపైన బెదిరింపులు అక్రమ కేసులు దాడులను ఆపాలని ఆదివాసుల సాగుచేసుకుంటున్న భూమిపైన కొందరు రాజకీయ అండదండలతో అధికారిలా తప్పుదోవ పట్టిస్తూ ఎస్టి కులానికి చెందినటువంటి వారిపైన బెదిరింపులకు దిగుతూ వేరే మండలానికి చెందినటువంటి ఆరుగురుని తీసుకువచ్చి ఈ భూమిపై కబ్జాకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. వారిని వెంటనే ఆపాలని న్యాయబద్ధంగా గతంలో ఐకిడిఏ వారు వీరికి హక్కు పత్రాలు ఇవ్వడం జరిగింది. వీరికి జీడి మామిడి, మామిడి చెట్లు వ్యవసాయానికి సంబంధించిన పరికరాలు ఇవ్వడం జరిగింది. కావున వీళ్ళ పరిస్థితిలను గమనించి ఆదివాసులైనటువంటి వీరికి హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వం అధికారులు వీరిపై బెదిరింపులకు దిగుతున్నటువంటి వారిపైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి వీరి న్యాయమైన కోరిక తీర్చాలని వీరికి భద్రత కల్పించి హక్కు పత్రాలు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డిమాండ్ చేస్తున్నాం. బెల్లంపల్లి స్థానిక ఎమ్మెల్యే ఈ సమస్యపై అధికారులకు చెప్పి పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగింది. ఆర్డీవో ఈనెల 23వ తారీకు చర్చిస్తాం సమస్య పరిష్కరించే ప్రయత్నాలు కొనసాగిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ కు ఓ ప్రకటనలో తెలియజేశారు.

# రైల్వే స్టేషన్ మూడవ ప్లాట్ ఫామ్ పైటికెట్ కౌంటర్ ఏర్పాటుచేయాలి



**కాగజ్ నగర్, జూలై 18, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ మూడవ ప్లాట్ ఫామ్‌లో మరో టిక్కెట్ కౌంటరు లేక ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,టికెట్ల కోసం 3వ ప్లాట్ ఫామ్ దగ్గర మెట్లు ఎక్కి స్టేషన్ ముందుకు దిగి టికెటు కొని మళ్లీ మెట్లు ఎక్కి 3వ ప్లాట్ ఫామ్ దగ్గర దిగి రైలు ఎక్కవలసి ఉంటుందని, వయోవృద్ధుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం వయో వృద్ధులు కాగజ్ నగర్ రైల్వే చీఫ్ కమర్షియల్ ఇన్స్ పెక్టర్ కైలాష్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులకు, వృద్ధులకు,పిల్లలకు,గర్భినీ స్త్రీలకు చాలా ఇబ్బందికరంగా ఉన్నందున ఆ ప్లాట్ ఫామ్ వద్ద టికెట్ కౌంటరు ఏర్పాటుచేయాలనీ, అదే విధంగా లిఫ్ట్ లు కూడా ఏర్పాటు చేయాలని వారు కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సంఘం నాయకులు ఎ ఎస్ ఆర్ మూర్తి, కలికోట రమణయ్య, నాగేశ్వర్ రావు, యెల్ల గౌడ్, కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలి

## ...సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్ నగర్, జూలై 18, సూర్య మేజర్ న్యూస్:**



పట్టణంలోని పెట్రోల్ పంపు ఏరియాలో గురువారం మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వన మహోత్సవ కార్యక్రమంలో సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు, ఎంఎల్సీ దండే విఠల్, జిల్లా ఉప పాలనాధికారి దీపక్ తివారి, మునిసిపల్ చైర్మన్ షాహీన్ సుల్తానా, మునిసిపల్ కమిషనర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిర్పూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో ప్రజలందరూ విరివిగా పాల్గొనాలని, ప్రతి ఒక్కరు ఒక్కో మొక్కను నాటి దాన్ని సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలియజేశారు.మన జిల్లాలో ఉన్న అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉన్నదని తెలియజేశారు.అలాగే ఫారెస్ట్ సిబ్బంది అడవుల్లో ఉన్న ఖాళీ ప్రదేశాలలో కూడా చెట్లు నాటాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.

# రైతు సంక్షేమం దిశగా రుణమాఫీ పథకం అమలు

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 18 జూలై సూర్య మేజర్ న్యూస్**

రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనమండలి చైర్మన్ సురేందర్ రెడ్డి, రాష్ట్ర శాఖల మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వ్యవసాయ, ఆర్థిక శాఖల కార్యదర్శులతో కలిసి రైతు రుణమాఫీ పథకాన్ని వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తుందని, అర్హత గల ప్రతి రైతు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బ్యాంకులలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి నోడల్ అధికారులను నియమించడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత గల ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ పథకం అమలు కోసం పోర్టల్ నిర్వహించడం జరుగుతుందని, రైతు కుటుంబాలకు సంబంధించిన రుణ ఖాతా వివరాలు పరిశీలించి రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ పథకం జిల్లాలో అర్హత గల ప్రతి రైతుకు వర్తించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని, భవిష్యత్తు తరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ శాఖ అధికారి ఖాదర్ హుస్సేన్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సంఘాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

# గవర్నర్ బంగ్లా ముందర ధర్నా

## - ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హైదరాబాదులో వేలంపాట లొల్లి

**మందమర్రి టౌన్, జులై 18, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి బొగ్గు బ్లాకుల వేలంపాటకు వ్యతిరేక వైఖరితో కార్మిక సంఘాలు పోరాటాలను రోజు రోజుకు ఉధృతం చేస్తూ ఉద్యమ రణభేరిని ప్రకటిస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రాంతంలోని బొగ్గు బ్లాకుల వేలానికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని గవర్నర్ బంగ్లా ముందర ధర్నా నిర్వహించి నిరసన చేపట్టారు. ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమ నాధుని సుదర్శన్ ఆధ్వర్యంలో సింగరేణి బొగ్గు బ్లాకులు ప్రైవేటు వ్యక్తులకు టెండర్ ద్వారా ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ హైదరాబాదులోని గవర్నర్ కు వినతి పత్రం అందజేయడానికి మందమర్రి పట్టణం నుండి ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు గురువారం రాజధాని హైదారాబాద్ తరలివెళ్లారు. గవర్నర్ బంగ్లా ముందర ధర్నా నిర్వహించి సామరస్యంగా నిరసన తెలుపుతున్న ఏఐటీయూసీ నాయకులు మందమర్రి బ్రాంచి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమ నాధుని సుదర్శన్ లతో పాటు ఇతర నాయకులను పోలీసులు అరెస్టు చేసి హైదరాబాదులోని ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై వొదిలేశారు. పోలీస్ స్టేషన్ నుండి విడుదలైన అనంతరం ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ అక్రమ అరెస్టులను ఆపాలని, బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తే, ప్రభుత్వం అరెస్టులు చేసి పోరును అణచివేసే వ్యూహం పన్నుతోందని, అంతర్గతంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటీకరణకు సమర్థిస్తున్నదనే అనుమానం కలుగుతోందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బొగ్గు గనుల ప్రైవేటీకరణను నిలిపేసి, రాష్ట్రంలోని అన్ని బొగ్గు గనులు నేరుగా సింగరేణికి కేటాయించే వరకు ఉద్యమాన్ని రెట్టింపు చేసి పోరాడుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి బ్రాంచి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్, కంది శ్రీనివాస్, గాండ్ల సంపత్, సుదర్శన్ రెడ్డి, కలువల శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాట ఇస్తే అది శిలా శాసనం

## - రైతు వేదికగా రుణమాఫీ అమలు

**మందమర్రి, జులై 18, సూర్య మేజర్ న్యూస్.**

కాంగ్రెస్ మాట ఇస్తే అది శిలా శాసనమని మరోసారి రుజువైందని, రైతులకు ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు తెలిపారు. రైతు రుణమాఫీ అమలు సందర్భంగా గురువారం శంకర్ పల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా నల్లాల ఓదెలు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్షల కోట్ల అప్పులతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడమే లక్ష్యంగా, ఎన్ని సవాళ్లు ఎదురైనా, ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల్లో రుణమాఫీ అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హృదయాన్ని గెలిచిన రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరచిపోరని, ప్రతిపక్షాలు అసత్యాలు చేయడం మానుకొని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో పాలుపంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ చంద్ర శేఖర్, ఎంపీడీఓ రాజేశ్వర్, పిఎసిఎస్ చైర్మన్ ఎస్ ప్రభాకర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధం జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నీలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గండె రామచందర్, మాజీ సర్పంచులు కొమురయ్య, కమల్ మనోహర్ రావు, అసంపల్లి రాజయ్య, నర్సింగోజు తిరుపతి, చంద్రకళ, వ్యవసాయ అధికారి రాజేష్, మండల విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

**కౌటాల 18 సూర్య మేజర్ న్యూస్**

మండలం కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్నేపల్లి గ్రామానికి చెందిన మోర్లె పోచ్చయ్య ,మల్లుమేర తన ఫోన్ ఎక్కడో పడిపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సీఈఐఆర్ పోర్టల్లో వివరాలు నమోదు చేసి ఫోన్ను గుర్తించి గురువారం బాధితుడికి అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై ఎన్.మధుకర్ మాట్లాడుతూ ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలనుసీఈఐఆర్‌లో నమోదు చేయాలన్నారు.

ప్రతి ఒక్క సింగరేణి ఉద్యోగి

# సంస్థ రక్షణ సూత్రాలను పాటించాలి

## - ఏరియా జీఎం ఏ మనోహర్

**మందమర్రి టౌన్, జులై 18, సూర్య మేజర్ న్యూస్.**

ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్క ఉద్యోగి సింగరేణి సంస్థ రక్షణ సూత్రాలను విధిగా పాటిస్తూ, సూత్రాలను గుర్తు పెట్టుకొని రక్షణే ప్రథమంగా తగు జాగ్రత్తలతో విధులను నిర్వహించాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ సూచించారు. గురువారం మందమరి జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిఎం ఏ మనోహర్ అధ్యక్షతన రక్షణ, ప్రమాదాల నివారణ, బావులలో వర్షకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రాజెక్ట్ అధికారులు, ఏజెంట్లు, మేనేజర్లు, ఫిట్స్ ఇంజనీర్స్, రక్షణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిఎం మాట్లాడుతూ మదిలో, గనిలో, పనిలో రక్షణ సూత్రాలను కచ్చితంగా పాటించాలని కోరారు. రాబోవు వర్షాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి బావిలో నాళాలను శుభ్రపరచుకోవాలని, ప్రమాదాలను నివారించి, నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేసి సింగరేణి సంస్థను పటిష్ఠం చేసేందుకు అనేక విషయాలపై అధికారులతో సమగ్రంగా చర్చించి తగు జాగ్రత్తలతో పాటు పలు సూచనలను జిఎం సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జిఎం రాజేశ్వర్ రెడ్డి, డిజిఎం లు, మందమర్రి ఏరియా ఉన్నత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపైన కరెంటు వైర్.

**ఖానాపూర్ టౌన్ జులై 18 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం శివాజీ నగర్ లో గల బోరు కు విద్యుత్ సరఫరా చేసే సర్వీస్ వైర్ రోడ్డుపై దర్శనమిస్తుంది. వైరు మీది నుండి ప్రతిరోజు వందల సంఖ్యలో వాహనాలు వెళ్తున్నాయి. వైరు చెడిపోయి ఎవరికైనా షాక్ కొట్టే ప్రమాదం ఉంది. షాక్ కొట్టక ముందే రోడ్డు మీద నుండి ఆ వైరును తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్డుకు ఒక ప్రక్క బోరు మరొక ప్రక్క విద్యుత్ మీటర్ బాక్స్ ఉండడంతో వైరును క్రింది నుండి తీసుకొని దానిపై సిమెంట్ వేసినారు. ఆ దారి గుండా నిత్యం వాహనాలు పోవడం వలన వైరు పై గల సిమెంటు తొలగిపోయి, వైరు బయటకు వచ్చింది. వైరు లోపల గల విద్యుత్ తీగలు బయటపడితే పెద్ద ప్రమాదము సంభవించే అవకాశం ఉంది. తక్షణమే మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది స్పందించి వైరు పై సిమెంట్ వేయించాలని లేదా వైరును పైనుండి తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్

**సారంగాపూర్ జులై 18 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని జెడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం రోజున రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ మాది ప్రజా ప్రభుత్వం అని ఎన్నికల సందర్భంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని అందులోభాగంగా రాష్ట్రంలోని అన్నదాతలకు పంట రుణాల మాఫీ కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగిందని అయన అన్నారు. ఈ రోజు రాష్ట్రంలోని లక్ష రూపాయలలోపు పంట రుణాలు వున్న రైతులకు రుణమాఫీ అవుతుందని మిగితా వారికీ రెండు దశలలో ఆగస్టు 15 వరకు రాష్ట్రంలోని 2 లక్షల పంట ఋణం కలిగిన ప్రతి కుటుంబానికి రుణమాఫీ జరుగుతుందని అయన అన్నారు. రైతుల కుటుంబాల్లో సంతోషాలు నింపి వారి కన్నులలో ఆనందం చూడడం కొరకే ఈ రైతు రుణమాఫీ అని రాష్ట్రంలోని ప్రతి రైతు ఆనందంగా సంతోషంగా వుండాలని అందుకొరకే ఇటీవల రైతు బరోసా అమలు విషయంలో సైతం రైతుల నుండి అబిప్రాయ సేకరణ చేయడం జరుగుతుందని రైతుల సుచనలమేరకే రైతు బరోసా అందించడం జరుగుతుందని అయన అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీదేవి తో పాటు సంబంధిత అధికారులు సొసైటి చైర్మన్ నారాయణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ బొల్లోజు నర్సయ్య, మాజీ ఎంపిటిసీ వెంకట రమణ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రాజ్మహమ్మద్, శ్రీనివాస్ రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ కొత్తపల్లి విలాస్ రావు, తేజ నాయక్, మాజీ స్వర్ణ ప్రాజెక్ట్ చైర్మన్ నారాయణ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ముత్యం రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మసీద్, అది, మారుతి, రైతు సెల్ అధ్యక్షుడు పొత్తరెడ్డి, సలీమ్, మాణిక్ రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సారెడ్డి, నారాయణ్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పొత్తారెడ్డి, భోజన్నా, నాగన్న, పురుషోత్తం రావు, రవి రెడ్డి, నర్సయ్య, గోపాల్ పెట్ సాయన్న, రేగుంట గంగాధర్, సుభాష్ రెడ్డి, పోతన్న, బాబా, నర్సాగౌడ్, సోషల్ మీడియా సురేందర్, శత్యపాల్ రెడ్డి, లఖ్య నాయక్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## - ముధోల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్



**ముధోల్, జులై18,సూర్య మేజర్ న్యూస్**

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ రావు పటేల్ అన్నారు. గురువారం ముధోల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు రుణమాఫీ చేయడాన్ని హర్షిస్తూ నాయకులు, కార్యకర్తలు రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 110 రైతువేదికల్లోని రైతులతో నిర్వహించే వీడియోకాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి తొలి విడతలో రూ.లక్ష లోపు రుణాల మాఫీని ప్రారంభించారు. ఆ వెంటనే 11.50 లక్షల మంది రైతుల రుణ బ్యాంకు ఖాతాల్లో రూ.లక్ష వరకు డబ్బులు జమ కానున్నాయి. ఈ కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి రైతు వేదికలో ఏర్పాటు టీవీలో వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని అన్నారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసేలా చూస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి, మాదకద్రవ్యాలపై

# మహాలక్ష్మి ఓ సి పి నందు అవగాహన కార్యక్రమం

## - చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు : మందమర్రి సీఐ : కె శశిధర్ రెడ్డి

**రామకృష్ణాపూర్, జులై 18, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రతి నెల మూడవ బుధవారం యాంటీ నార్కోటిక్ అవేర్నెస్ డే కార్యక్రమం లో భాగంగా గురువారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహాలక్ష్మి ఓసిపిలో గంజాయి, మాదక ద్రవ్యాల వాడకం, వాటి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మందమరి సీఐ శశిధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ ఓసిపి లేబర్ తో మాట్లాడుతూ గంజాయి తదితర మాదగద్రవ్యాలపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని సీఐ అన్నారు. వారి పిల్లలను గంజాయి మాదక ద్రవ్యాలకు, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా ఉండాలని వాటికి ఆకర్షితులు అయి జీవితాలు నాశనం చేసి కొనవద్దని చెప్పారు. కాలనీ, గ్రామంలో ఎవరైనా గంజాయి అమ్మినా, పీల్చిన తమ దృష్టికి తేవాలని, గంజాయి మహమ్మారి నిర్మూలనలో అందరు తమ వంతుగా కృషిచేయాలని కోరారు. ఈ అవగాహనా కార్యక్రమంలో 70 మంది ఓసిపి లేబర్స్ పాల్గొన్నారు.

